నేటి దినపత్రిక
18వ వసంతం
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,1 ఫిబ్రవరి 2025
8 పేజీలు

### రూ.30 వేలు లంచం తీసుకుంటూ
## ఏసీబీకి చిక్కిన హాస్టల్ వార్డెన్ నాగమణి



**నూజివీడు,మేజర్‌న్యూస్:** నూజివీడు పట్టణంలో ఎంప్లాయిస్ కాలనీలో గురువారం రాత్రి ఏసీబీ అధికారుల దాడి తీవ్రసంచలనం కలిగించింది. సోషల్ వెల్ఫేర్ కాలేజీ హాస్టల్ వార్డెన్ నాగమణి 30 వేల రూపాయలు నగదు లంచం తీసుకుంటూ పట్టుపడ్డారు. హాస్టల్లోస్వీపర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఝాన్సీ అనే ఉద్యోగి నుండి 1 లక్ష రూపాంయలు లంచం డిమాండ్ చేయడంతో ఏలూరులోని ఎసిబి అధికారులను ఆశ్రయించి నట్లు ఎసిబి డిఎస్పి సుబ్బరాజు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీబీ ఏసిబి డిఎస్పి సుబ్బరాజు వివరించారు. ఈదాడిలో ఏసీబీ సీఐ ఎం.బాలకృష్ణ, కే.శ్రీనివాస్,రాజమండ్రి సీఐ ఎన్.వి భాస్కరరావు పాల్గొన్నారు.

### శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దీవెనలతో
# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి





- ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఆత్మార్పణ దినం సందర్భంగా అమ్మవారిని దర్శించున్న సీఎం
- ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పణ, గురుపీఠం నిర్మాణానికి శంకుస్థాపన

**పెనుగొండ,మేజర్‌న్యూస్:** పెనుగొండ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈ ఆలయానికి 2,600 ఏళ్ల చరిత్ర ఉందని, అమ్మవారిని వేడుకుంటే సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకమన్నారు. పశ్చిమ గోదావరిజిల్లా పెనుగొండలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరిఅమ్మవారినిసీఎం చంద్రబాబు శుక్రవారం దర్శించుకున్నారు. ఆత్మార్పణ దినం సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయానికి వచ్చిన ముఖ్యమంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేదపండితులు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ స్త్రీల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన కలియుగ పార్వతీదేవిగా అమ్మవారిని భక్తులు కొలుస్తారు. అహింస, ఆత్మ త్యాగం, శాంతి, ధర్మ నిరతికి ప్రతిరూపం అమ్మవారు. దేశవ్యాప్తంగా ఆర్య వైశ్యులతో పాటు అన్ని వర్గాల ప్రజలు అమ్మవారిని కొలుస్తారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

**– దేవుని వరం వాసవీ మాత దర్శనం –**భగవంతుని ఆశీస్సులతో పెనుగొండ పాలకులైన కుసుమ శ్రేష్ఠి, కుసుమాంబ దంపతులకు శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి జన్మించింది. గుణవంతురాలైన వాసవిమాత సమాజం పట్ల ఎంతో బాధ్యతగా

- తరువాయి 2లో..



## సీఎం చంద్రబాబును కలిసిన ప్రభుత్వ విప్ నాయకర్

- తరువాయి 2లో..

### తుపాకితో కాల్చుకొని
## ఎస్ఐ ఆత్మహత్య




**తణుకు,మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా తణుకులో ఎస్సై,ఏజీఎస్ మూర్తి, శుక్రవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తణుకు రూరల్ పోలీస్ స్టేషన్లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఎస్ఐగా పని పనిచేస్తున్న ఏజీఎస్ మూర్తి ఇటీవల పలు ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ అయ్యారు. ఎస్ఐ మూర్తి, శుక్రవారం ఉదయం పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఆయనతుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారు ఈ ఘటన స్థానికంగా సంచలనం కలిగించింది.



## అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం

–మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ధ్వజం

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** వైసీపీ క్యాంపు కార్యాలయంలోమాజీ డిప్యూటీసీయం, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పత్రికా సమావేశంలో అధికారపార్టీపై విరుచుకుపడ్డారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం. అబద్ధాలు చెప్పలేక ఓడిపోయిన పార్టీ

- తరువాయి 2లో..

### ఎన్డీఏ ప్రభుత్వ ఘనతను
## బిసి వర్గాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- బిసిలలో అన్ని కులాల వారికి పదవులు ఇచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




**పెనుగొండ,మేజర్‌న్యూస్:** పెనుగొండలో శుక్రవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణం కార్యక్రమం అనంతరం తిరిగి వెళ్లుతూ స్థానిక వ్యవసాయ మార్కెటు యార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన బిసి వర్గాలు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ తెలుగుదేశం అంటేనే బిసిలు, బిసిలు అంటే తెలుగుదేశం పార్టీ అని, బిసి అన్ని కులాల వారికి రాజకీయాలు నేర్పించి, చట్టసభలో పదవులు ఇచ్చినఘనత నందమూరి తారక రామారావుకే దక్కుతుందని అన్నారు. బిసిలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

- తరువాయి 2లో..



## నష్టపరిహారం కోసం పోలవరం నిర్వాసితుల ధర్నా

– 41.15 కాంటూరులో చేర్చాలని భారీ ప్రదర్శన



మిగతా 2 లో..

# నష్టపరిహారం కోసం పోలవరం నిర్వాసితుల ధర్నా

**- 41.15 కాంటూరులో చేర్చాలని భారీ ప్రదర్శన**

**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను 41.15లో చేర్చాలని శుక్రవారం మండల కేంద్రంలో ప్రదర్శనగా బయలు దేరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. పాలకులు, అధికారుల తప్పిదాలతో ముందుగా మునిగిపోయే గ్రామాలను ప్రాజెక్టు కాంటూరు లెవల్ 45.17లో చేర్చి తీరని అన్యాయం చేశారని అఖిల పక్షం నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించి పలు సమస్యలపై రెవెన్యూ సిబ్బంది కి వినతి పత్రం అందజేశారు. తమ గ్రామాలను పోలవరం ప్రాజెక్టు 41.15 కాంటూరు లెవల్ లో చేర్చి నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వందలాది మంది నిర్వాసితులు తహసీల్దార్ కార్యాలయం చుట్టు ముట్టి తమ నిరసన వ్యక్త పరిచారు. కార్యాలయంలో తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తూ కార్యాలయంలోని ప్రవేశించారు. పోలీసులు చేరుకొని నిర్వాసితులను బయటకు పంపారు. తాటుకూరుగొమ్ము గ్రామ పంచాయితి పరిధిలోని చాగరపల్లి, గీగ వారి గుంపు,కొర్రాజుల గూడెం, సుద్ద గుంపు, తాటు కూర్ గొమ్ము కాలని గ్రామాలు గతం లో వచ్చిన గోదావరి వరదలకు ముంపుకు గురై అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఈ గ్రామాలను 41.15లో చేర్చి ఆర్‌అండ్‌ఆర్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే యర్రబోరు,శివకాశిపురం, నడిమి గొమ్ము కాలని, పాత పూచిరాల,మద్ది గట్ల,వసంత వాడ,పడమటి మెట్ట గ్రామాలు వరద చుట్టుముట్టి అనేక గ్రామాలు ముంపునకు గురవుతున్న తరుణంలో ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ గ్రామాలను ప్రాజెక్టు కాంటూరు లెవల్ 41.15లో చేర్చాలని నినాదాలు చేశారు.

అలాగే 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు కటాఫ్ డేట్ తో సంబందం లేకుండా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 385,174,176 ముంపు భూములకు భూ నష్ట పరిహారం అందించాలని కోరారు. నాన్ రెసిడియన్షల్ పేరుతో తొలగించిన పేర్లను ఆర్ అండ్ ఆర్ లో నమోదు చేయాలని,జగన్నాథ పురం గ్రామంలో తొలగించిన 140 మంది నిర్వాసితులను న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షం నాయకులు యండి మునీర్, బాడి స రాము,కామినేని వేంకటేశ్వర రావు,కొమర్రాజు రాంబాబు,కట్టి ఉదయ్, ధర్మల రమేష్, మడివి దుర్గారావు,బుడుపిటి సురేష్,యాళ్ళ శంకర్ రావు, నయీం, సోడే సీతారాములు,ముత్యాల రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వ ఘనతను బిసి వర్గాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మొదటిపేజి తరువాయి

కల్పించిన టిడిపి ప్రభుత్వం హయాంలోనే జరిగాయని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం ఘనతను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను బిసి వర్గాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. రానున్న కాలంలో ఎన్డీఏ ప్రభుత్వం బిసిలకు పెద్దపీట వెయ్యబోతుందని, ఎన్డీయే కూటమికి అండగా నిలబడినందుకు శక్తి మేరకు న్యాయం చేస్తామని తెలిపారు. ప్రస్తుత చట్టసభలలో బిసిలకు తగినన్ని పదవులను ఇచ్చామని, భవిష్యత్తులో మరిన్ని పదవులు ఇచ్చుటకు చర్యలు తీసుకుంటామన్నారు. గీత కులాల వారికి మద్యం షాపుల్లో 10 శాతం కేటాయించామని, రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం సబ్సిడీ అందించమన్నారు.

బిసిలు పది రూపాయలు పెట్టుబడి పెడితే, 20 రూపాయలు ఆదాయం రావాలని అనుకునే వ్యక్తిని నేను అన్నారు. దేవాలయాలలో నాయీ బ్రాహ్మణులకు నెలజీతం10 వేలు రూపాయలు ఉండేదని, మా హయాంలో 25 వేల రూపాయలకు పెంచామన్నారు. 2047 విజన్‌తో ముందుకు వెళ్తున్నామని, రానున్న కాలంలో గీతకులాలను స్వర్ణ భవిష్యత్తు అందిస్తామన్నారు.

ప్రభుత్వం బలంగా ఉంటే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు ఆశించిన స్థాయిలో చేయగలమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు, శాసన సభ్యులు పితాని సత్యనారాయణ, ఆరిమిల్లి రాధాకృష్ణ, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు, బిసికులాలు నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాఘమాసం సందర్భంగా భారీగా అన్నదాన కార్యక్రమం

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జె.కొత్తూరు గ్రామ శివారు వెలసిన శ్రీ కనకదుర్గమ్మ వారి దేవాలయం నందు మాఘమాసం సందర్భంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ నేతృత్వంలో మడగల పెదకాపు గారు ఈరోజు అన్నదాన కార్యక్రమానికి విరాళం సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమం గురించి చైర్మన్ చైర్మన్ నకిరెడ్డి శివ మాట్లాడుతూ జె. కొత్తూరు గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సహ కారంతో ఈ కార్యక్రమాన్ని మాఘమాసం సందర్భంగా ప్రారంభిం చుచున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విరాళాలు ఇచ్చు దాతలు 9666971 585. సంప్రదించవలసిందిగా కోరారు. కనక దుర్గ అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జె కొత్తూరు ఆలయ కమిటీ సభ్యులు కడప వెంకటరావు చింతల బాబురావు మోటార్ వెంకటరమణ గంట కామరాజు బద్ది సురేష్ ‘తదితర భక్తులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## 2న చాంబర్స్ కళాశాలలో టెన్త్ ,ఇంటర్ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఛాంబర్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఛాంబర్స్ డిగ్రీ , జూనియర్ కళాశాలల ప్రాంగణంలో టెన్త్ క్లాస్ , ఇంటర్ రెండవ సంవత్సరం చదివే విద్యార్థిని విద్యార్థులకు ,ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు టాలెంట్ టెస్ట్ నిర్వహి స్తున్నారు, ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచి,అత్యధిక మార్కుల తెచ్చుకున్న విద్యార్థులకు 5 వేల నుండి 25 వేల వరకు ప్రోత్సాహకాలు, ఫీజులలో రాయితీలు ఉంటాయని, కళాశాల చైర్మన్ కె.వి.ఆర్ .నరసింహారావు తెలియజేశా రు. ఈ పరీక్షకు వివిధ గ్రామాల నుండి ప్రాంతాల నుండి హాజరయ్యే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని, పరీక్షకు ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని ఆయన తెలియ జేశారు. ఛాంబర్స్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి బి.సి.ఏ కోర్సు, ఏఐసిటిఈ, న్యూఢిల్లీ వారి అనుమతితో ప్రారంభిస్తున్నా మని, కళాశాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించే నూతన కోర్సులు ఉన్నాయన్నారు. ఛాంబర్స్ కళాశాలలో ప్రతి సంవత్సరం పేద, మధ్యతరగతి విద్యార్థులకు 20 లక్షల వరకు ఫీజులలో రాయితీలు కల్పిస్తున్నామని అన్నారు.

# శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

మొదటిపేజి తరువాయి

వ్యవహరించేవారు. రాజమహేంద్రవరాన్ని పాలించిన విష్ణువర్ధనుడు అనే రాజు వాసవీ అమ్మవారిని పెళ్లిచేసుకోవాలని భావించి ఆమె తల్లి దండ్రులను సంప్రదించారు. అమ్మవారు సహా 102 మంది గోత్రికులు ఈ పెళ్లికి నిరాకరించారు. ఆగ్రహించిన విష్ణువర్ధనుడు దుర్భాషలాడాడు. తన వల్ల హింస జరగకూడదని, శాంతిని కాపాడాలనే సదుద్దేశంతో అమ్మవారు సహా 102 మంది గోత్రికులు ఆత్మార్పణ చేశారు. అనంతరం మహిషాసుర మర్ధిని ఆలయంలో అమ్మవారి రూపంలో వాసవి దేవి దర్శనమిచ్చారు. అప్పటినుంచి ఆర్యవైశ్యులు అమ్మను దేవతగా కొలుస్తున్నారు.

**- అమ్మవారి ఆశీస్సులతో అందిరికీ మంచి జరగాలి -**వైశ్యులు నీతి, నిజాయితీలతో వ్యాపారం చేస్తారు. సంపాదించిన డబ్బులో కొంత ప్రజాసేవకు వినియోగిస్తారు. ఒకప్పుడు చిరు వ్యాపారాలకే పరిమితమైన వైశ్యులు ఇప్పుడు పెద్ద వ్యాపారాలు చేస్తున్నారు. అమ్మవారి ఆశీస్సులతో అందరికీ మంచి జరుగుతుంది. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించాము. 161 ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాము. ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉండాలన్నదే నా ధ్యేయం. స్వర్ణాంధ్ర విజన్ -2047 లక్ష్య సాధనలో ఆర్య వైశ్యులు కూడా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## టిడిపి రాష్ట్ర కార్యాలయం ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే బడేటి





**మంగళగిరి /ఏలూరు,మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్లో శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి ) మంత్రి సుభాష్‌తో కలిసి పాల్గొన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి అనేకమంది ప్రజలు వచ్చి తమ సమస్యలు వివరించారు. ఎమ్మెల్యే బడేటి చంటి భోజన విరామం అనంతరం కూడా వినతులు స్వీకరించారు. రెండు గంటల్లోనే ఆయన 50 సమస్యల పరిష్కరించారు.

## అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం

మొదటిపేజి తరువాయి

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డిగ్రీ చదివే 9లక్షల మందికి గత ఏడాదిగా ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం ఏడిపిస్తుందని, గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఎన్నికల కోడ్ రావడంతో నిలిచిపోయిన, ట్రెజరీలో సిద్ధంగా ఉన్న డబ్బును ఈ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు జమచేయలేదన్నారు. అందుకే ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఫిబ్రవరి 5న రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున నిరసన చేపట్టడం జరిగిందని తెలియజేశారు.

– ప్రజలను మోసం చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ –

పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు రాష్ట్రం శ్రీలంకలాగా అవుతుందని గగ్గోలు పెట్టి, ఇప్పుడు లక్షల కోట్లు ప్రభుత్వం అప్పులు చేస్తుంటే నోరుమెదపట్లేదు. సూపర్ 6 పథకాలు ఇస్తామని సినీఫక్కి లో డైలాగులు చెప్పి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రజలను మోసం చేశారు. ఆరోగ్య శ్రీ,ఆరోగ్య ఆసరా, గోరుముద్ద, సంపూర్ణ పోషణ లాంటి పథకాలు కొనసాగిస్తామని ప్రక్కన పెట్టేసిన వ్యక్తి చంద్రబాబు. స్వలాభం, స్వార్థం, చేతకానితనంతో విజయవాడను ముంచేశారు. పొంతన లేని మాటలు, పొంతన లేని పనులు చేసే వ్యక్తి పవన్ కళ్యాణ్. దాతలు ఇచ్చిన సొమ్మును కూడా వందల కోట్లు కాజేశారు. సీజ్ ద షిప్ అంటారు అది కేంద్ర ప్రభుత్వ పరిధి అని కూడా తెలియని వ్యక్తి పవన్ కళ్యాణ్ అని పవన్ కళ్యాణ్ పై విరుచుకుపడ్డారు. యువగళంలో లోకేష్ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు 3000 నెలకి ఇస్తానని నమ్మపలికారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి 1,19వేల కోట్లు ఇప్పటివరకు అప్పులు చేశామని చెబుతున్నారు. దీంతోపాటు మామూలుగా రాష్ట్రానికి వచ్చే ఆదాయం ఒక్క హామీ ప్రజలకు ఇవ్వకుండా ఇదంతా ఎవరి ఖాతాల్లోకి వెళ్తుందో చెప్పాలని కొట్టు సత్యానారాయణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి సంపత్ కుమార్, ధర్మరాజు, చెన్నా జనార్ధన రావు, శ్రీనివాసరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబును కలిసిన ప్రభుత్వ విప్ నాయకర్

**పెనుగొండ /నర్సాపురం,మేజర్ న్యూస్ :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెనుగొండ శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి దేవాలయం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# వేదమంత్రాలు నడుమ వాసవి మాతకు ప్రత్యేక పూజలు

**– 108 కళాశాలతో ప్రదక్షణ, అభిషేకాలు**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లోని వాసవి కన్యకాపరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి మాఘశుద్ధ విదియ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొనిముందుగా విఘ్నేశ్వర పూజ కలశపూజ నిర్వహించారు. ప్రధాన పురోహితులు సత్యనారాయణ శర్మ, బాలు నేతృత్వంలో పేరూరి రమేష్ కుమార్ దంపతులు పూజలు నిర్వహించారు. అమ్మవారికి 108 వెండి కలశముల తో పంచామృతాలు సుగంధ ద్రవ్యాలతో పండ్ల రసాలతో పసుపు కుంకుమలతో వాసవి మాత నామస్మరణలతో ఆలయ ప్రదక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొల్లేపర శ్రీరామచంద్రమూర్తి సెక్రటరీ నున్న సుందర్ రావు ,ట్రెజరర్ భోగవిల్లి రమేష్ పూర్వాధ్యక్షులు పేరూరి కాశయ్య, గ్రంధి సత్యనారాయణ, మండవల్లి నాగేంద్ర, ఆలయ కార్యదర్శి ఆలపాటి చిన్న వైస్ ప్రెసిడెంట్ కొండూరి రాము, పాబోలు రాజగోపాలం,కొల్లేపర సూరిబాబు, వాసవి క్లబ్ అధ్యక్షులు వసుమర్తి అనిల్, సెక్రటరీ పవన్, ట్రెజరర్ శ్రీధర్ జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు రీజియన్ చైర్ పర్సన్ ఆలపాటి అచ్యుతలక్ష్మి, జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం సెక్రటరీ నున్న శ్రీ నాగలక్ష్మి వాసవి వనితక్లబ్ సెక్రటరీ సునీత ట్రెజరర్ నున్న సత్యప్రియ ఆర్యవైశ్య మహిళా సంఘం ప్రెసిడెంట్ కొండూరి దుర్గ ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షురాలు శారదా రాణి ఆర్యవైశ్య సంఘం డైరెక్టర్లు వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ డైరెక్టర్లు అనేకమంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాము మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకుని అమ్మవారికి అభిషేకాలు విశేష పూజలు నిర్వహించి నిర్వహించడం జరిగిందన్నారు. సెక్రెటరీ సుందరం మాట్లాడుతూ తాడేపల్లిగూడెం పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పూజలు నిర్వహించినామని 108 వెండి కలశాలతో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో అభిషేకాలు పూజలు నిర్వహించినమని అన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన సుమారు 800 మంది భక్తులకు చలంచర్ల గిరిధర్ సహకారంతో ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

# విలువలు పాటించిన పాత్రికేయుడే 'యద్దనపూడి'

**– మైలవరపు రవికిరణ్‌కు 'సూర్యనారాయణమూర్తి' అవార్డు**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** విలువలు పాటించిన పాత్రికేయునిగా యద్దనపూడి సూర్యనారాయణ మూర్తిని సమాజం చిరకాలం గుర్తుంచు కుంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం జర్నలిస్ట్ వెల్ఫేర్‌అసోసియేషన్ ప్రెస్ క్లబ్, ఏ.పి.యు.డబ్ల్యు.జే. జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండలపరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తమ్మిసెట్టి రంగసురేష్ అధ్యక్షత వహించారు. రంగసురేష్ మాట్లాడుతూ గత పద్నాలుగేళ్లుగా యద్దనపూడి పేరిట జిల్లాస్థాయిలో ఉత్తమ జర్నలిస్టు అవార్డు ఇవ్వడం, సీనియర్లకు సత్కారాలు చేయడం తమకు గర్వ కారణమని అన్నారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రజ్యోతి జిల్లా ఎడిషన్ ఇన్‌ఛార్జ్ డి. రామక్రిష్ణ మాట్లాడుతూ మీడియాలో సాంకేతికత పెరగడంతో దాని పనితీరు మెరుగయ్యిందని, వార్తాసేకరణ కొత్త పుంతలు తొక్కుతోందని అన్నారు. యద్దనపూడి సూర్యనారాయణ మూర్తి ఒక విలేకరిగా సమస్యలపై వార్తలు రాయడంతో పాటు, వాటి పరిష్కారానికి కృషి చేశారని, నేటితరం పాత్రికేయులు యద్దనపూడిని ఆదర్శంగా తీసుకోవాలని డి రామకృష్ణ అన్నారు. సీనియర్ పాత్రికేయుడు కట్రెడ్డి రామకృష్ణ, ఐజేయు జాతీయ కార్యదర్శి డి.సోమ సుందర్, ఏ.పి.యు.డబ్ల్యు.జే. జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు యడ్లపల్లి మురళీకృష్ణ,జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.వి.లక్ష్మయ్య, ప్రెస్ క్లబ్ కార్యదర్శి గొలిమే బుజ్జిబాబు,తేతలి గంగాధర రెడ్డి, గరికపాటి బాపయ్య శర్మ,యద్దనపూడి తనయుడు యద్దనపూడి సుబ్బారావు, మనుమడు విన్నకోట సాయిరామ్ బాపిరాజు తదితరులు మాట్లాడారు. యద్దనపూడి సూర్యనారాయణ మూర్తి స్మారక జిల్లాస్థాయి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును 2024 వ సంవత్సరానికి గాను తాడేపల్లిగూడెం ఆంధ్రజ్యోతి విలేఖరి మైలవరపు రవికిరణ్ కు అందచేసారు. అవార్డుగా 5116 రూపాయల నగదుగా ఇచ్చి సత్కరించారు. జిల్లాలో సీనియర్ పాత్రికేయులకు చేస్తున్న గౌరవసత్కార కార్యక్రమంలో భాగంగా భీమవరం వార్త విలేఖరి ఘంటా వేణుగోపాల్, ఏలూరు సాక్షి విలేఖరి సి.హెచ్. రామకృష్ణంరాజు, జంగారెడ్డిగూడెం ఎబిఎన్ ఆంధ్రజ్యోతి విలేఖరి పాలడుగుల రామకృష్ణ ను సన్మానించారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో పదవతరగతి టాపర్ గా నిలిచిన మీసాల అనూష కు యద్దనపూడి సూర్యనారాయణమూర్తి కుమార్తె యద్దనపూడి పద్మావతి 5116 రూపాయల పారితోషికం అందచేసారు. సత్కార గ్రహీతలు స్పందిస్తూ యద్దనపూడి సూర్యనారాయణ మూర్తి పేరిట తమను గౌరవించడం జీవితంలో మరచిపోలేని అనుభూతిని కలిగించిందని అన్నారు.

# హాస్టల్‌కు వంట సామాగ్రి బహుకరణ

**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నెగ్గిపూడి గ్రామానికి చెందిన పమ్మి శ్రీరాములు జ్ఞాపకార్థంఆయన తనయుడు పమ్మి రాజు ఆర్థిక సహాయం చేశారు. సంస్థ అధ్యక్షులు జాతీయ అంతర్జాతీయ అవార్డు గ్రహీత డా.కర్రి మురళి శ్రీనివాస్ రెడ్డి క్రిస్టియన్ హాస్టల్ సంరక్షకుడు బాబురావుకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మా సంస్థను గుర్తించి మా సంస్థ ద్వారా శ్రీరాములు జ్ఞాపకార్థమై వారి తనయుడు పమ్మి రాజు సహకారం అందించడం అభినందనీయమని, తల్లిదండ్రుల మీద ఉన్న ప్రేమను ఈ సమాజానికి పంచడం దైవత్వమని ఆయన కొనియాడారు, సంస్థ ఉపాధ్యక్షులు జాతీయ అవార్డు గ్రహీత, డా.నక్కా నరేష్ కుమార్ మాట్లాడుతూ స్వర్గీయ పమ్మి శ్రీరాములు ఆదర్శప్రాయుడని వారి పిల్లలను క్రమశిక్షణతో చదివించిన మంచి నేర్పరిని ఆ తండ్రి పట్ల ఎంతో ప్రేమను కనపరిచిన పమ్మి రాజును, నరేష్ అభినందించారు.

హాస్టల్ వార్డెన్ బాబురావు మాట్లాడుతూ మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ సంస్థ ద్వారా మాకు సహాయం అందించడం వర్ణనాతీతం అని అన్నారు, కార్యక్రమంలో పాస్టర్ గిరిబాబు, పమ్మి చంద్రరావు, పెదపాటి సురేష్ బాబు, పమ్మి నగేష్, మోషే, తదితరులు పాల్గొని హాస్టల్ పిల్లలకు భోజన కంచాలు తిను బండారాలు పంపిణీ చేశారు, ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ అధినేత డా.కె.చక్రవర్తి ఈ కార్యక్రమం పట్ల సంస్థను, శ్రీరాములు కుటుంబికుల్ని అభినందించారు.



## శ్రీ వాసవి మాత అమ్మవారిని దర్శించుకున్న ఎస్ఎంఆర్ పెదబాబు



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక రామకోటి ప్రాంగణంలో శుక్రవారం వాసవిమాత ఆత్మార్పణ, మహాలక్ష్మి యాగంకు నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్.ఎం.ఆర్ పెదబాబు హాజరై శ్రీ వాసవి మాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు ఎస్.ఎం.ఆర్ పెదబాబు కి వాసవిమాత చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సబ్బన శ్రీనివాసరావు,వంకదారు ప్రవీణ్,బత్తిన విజయకుమార్, దేవర కొండ శ్రీనివాసరావు, నున్నా కిషోర్,పాము శామ్యూల్,దారపు తేజ,చలువాది శ్రీనివాసరావు,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎంఎల్సీ స్వతంత్ర అభ్యర్థి భీమేశ్వర రావు విస్తృత ప్రచారం





**తణుకు,మేజర్ న్యూస్:** శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు భీమడోలు, తాడేపల్లి గూడెం,తణుకు కోర్టులలోని బార్ అసోసియేషన్ నాయకులను, న్యాయవాదులను కలిసి ఫిబ్రవరి నెలలో జరగబోవు పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి ఎంఎల్సీగా గెలిపించ వల్సిందిగా కోరుతూ కరపత్రాలు పంచుతూ విస్తృత ప్రచారం చేశారు. తణుకు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ, కోశాధికారి ఎం ముత్యంజయ రావు భాస్కర రావు,జే వెంకటేశ్వర్లు, వైఎస్ రాధాకృష్ణ, పి రవిబాబు తదితరులను కలిసి మద్దతు కోరడం జరిగింది. అనంతరం తణుకులో లోక్ సత్తా పార్టీ ఏపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జాతీయ స్ఫూర్తి పక్ష పత్రిక ప్రధాన సంపాదకులు డీవీఎస్‌ఎస్ వర్మని ఆయన ఇంటికి వెళ్ళి కలిసి మద్దతు కోరగా వర్మ సానుకూలంగా స్పందించి ఆశీస్సులు తెలియచేసారు.

## ప్రశాంత పదవీ విరమణ ఆరోగ్యానికి సోపానం

**: ఎంపీడీవో రామకృష్ణ**





**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** ప్రశాంతంగా పదవీ విరమణ చేయడం ఆరోగ్యానికి సోపానమని ఎంపీడీవో వై రామకృష్ణ అన్నారు. ముదినేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన కోడూరు వీర దుర్గాప్రసాద్ దంపతులను మండల పరిషత్ కార్యాలయం ఘనంగా సత్కరించింది.

జీవితంలో ప్రతి వ్యక్తికి కొన్ని ఒత్తుడులు,మరిచిపోలేని సంఘటనలతో మానసికంగా తలంచకుండా శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు సిహెచ్ నాగరాజు జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు వి విజయకుమార్,సభ్యులు జి చంద్రశేఖర్,ఎస్ సెల్వరాజు,పి నందీశ్వరరావు ,ఇఒ పిఆర్డి అశోక్ ,ఏవోలు రమణరావు , రమణబాబు , పంచాయతీ కార్యదర్శులు , జూనియర్ అసిస్టెంట్ సుబ్బారావు ,కార్యాలయ సిబ్బంది సాలువాలతో సత్కరించి పూద దండలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో పలువురు కుటుంబ సభ్యులు , బంధుమిత్రుడు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## వైఎంహెచ్ఎ హాల్ ఆధునీకరణకు కృషి చేసిన వారికి ఎమ్మెల్యే బడేటి అభినందనలు





ఏలూరు,మేజర్‌న్యూస్: హేలాపురి కళాచరిత్రకు తలమానికంగా నిలుస్తున్న వైఎంహెచ్ఎ హాల్ ఆధునీకరణకు కృషి చేసిన వారందరికీ ఎమ్మెల్యే బడేటి చంటి శుభాభినందనలు తెలిపారు.హేలాపురి ఘన చరిత్రకు నిలువెత్తు రూపంగా నిలిచిన అగ్రహారంలోని వైఎంహెచ్ఎ హాల్ ఆధునీకరణ పనులను హిందూ యువజనసంఘం ఆధ్వర్యంలో శరవేగంగా పూర్తిచేశారు. దీంతో అధునాతన హంగులతో పాటూ, ఎసి హాలుగా మార్చుచెందిన వైఎంహెచ్ఎ హాల్‌ను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్‌లు శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసిఆధునీకరించిన హాల్‌లో తొలి కార్యక్రమానికి అంకురార్పణ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ వైఎంహెచ్ఎ హాల్ ఆధునీకరణకు కృషిచేసిన వారందరికీ ఈసందర్భంగా ఎమ్మెల్యేచంటి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని తొలుత వైఎంహెచ్ఎ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, లక్ష్మీగణపతి హోమ కార్యక్రమాల్లో ప్రముఖ పారిశ్రామిక వేత్త మదుపల్లి మోహన్ గుప్తా,బీజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, నగర ప్రముఖులు కెకె గుప్తా,వేణుగోపాల్ లునాని,డాక్టర్ వివి బాలకృష్ణా రావు, హనుమంతరావు,అంబికా ప్రసాద్, డాక్టర్ గుడిపాటి లలితా శర్మ, కో – ఆప్షన్ సభ్యులు ఎస్ఎమ్మార్ పెదబాబు,వైఎంహెచ్ఎ మేనేజ్‌మెంట్ కమిటి అధ్యక్షులు యర్రా సోమలింగేశ్వరరావు,ప్రధానకార్యదర్శి కెవి సత్యనారాయణ, వైఎంహెచ్ఎ ఎగ్జిక్యూటివ్ కమిటి ప్రధాన కార్యదర్శి మజ్జి కాంతారావు, సంకు సురేష్ తదితరులు పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మహాపూర్ణాహుతి కార్యక్రమాన్ని అర్చకులు వేదోక్తంగా నిర్వహించారు.

# పాడి రైతుల సంక్షేమానికి పలు పథకాలు అమలు



**– కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు**

ముదినేపల్లి ,మేజర్ న్యూస్ : పాడి రైతుల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. ముదినేపల్లి మండలం గురజ పాల ఉత్పత్తిదార్ల సొసైటీలో రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తిదార్లకు మేలైన యాజమాన్య పద్ధతులు, పశు పోషనకు సూచనలు చేసారు. 1969లో 24 మంది రైతులతో ఆరంభించి 140 మంది రైతులు నేడు 600 లీటర్ల పాలు సేకరించడం అభినందనీయమన్నారు. పాల రైతులకు మిల్క్ భీమా, కల్యాణమస్తు, క్షీరబిందు, ప్రతిభ వంటి పథకాలు నాణ్యమైన దానాలు ఇస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పాలకవర్గ సభ్యులు, వల్లభనేని భాస్కర్, వెంకట సుబ్బారావు, పెదన జడ్పీటీసీ అర్జా వెంకట నగేష్, గుడ్లవల్లేరు జనరల్ మేనేజర్ తోట సత్యనారాయణ, అధ్యక్షులు ఉప్పలపాటి శ్రీ లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

# ఏజన్సీ ప్రాంత భూసమస్యను పరిష్కరించాలి

**– బుట్టాయిగూడెం ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలి**

**– జిల్లా జాయింట్ కలెక్టర్ సిపిఎం వినతి**



ఏలూరు,మేజర్‌న్యూస్: ఏజెన్సీ ప్రాంతంలో భూ సమస్యలను పరిష్కరించాలని, బుట్టాయిగూడెం గ్రామంలో గిరిజనులు వేసుకున్న గుడిసెలను పీకి వేసిన ప్రైవేటు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారుల తప్పుడు ప్రొటెక్షన్ ఆర్డర్లను రద్దు చేయాలని సిపిఎం ఏలూరు జిల్లాకమిటీ బృందం శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డిని కలసి వినతి పత్రం అందచేశారు. ఈబృందంలో సిపిఎం ఏలూరు జిల్లాకార్యదర్శి ఎ.రవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ,డివిప్రసాద్ తదితరులున్నారు.ఈ సందర్భంగా వారు జాయింట్ కలెక్టర్కు ఏలూరు జిల్లా ఏజెన్సీ మండలాలైన పోలవరం,బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో గిరిజనుల భూసమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారుల వైఖరివల్ల తీవ్ర ఇబ్బందులకు గిరిజనులు గురవుతున్నారని, ప్రత్యేకించి బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో ఇనుమూరు, మర్లగూడెం, జైనవారిగూడెం,సిరివారిగూడెం గ్రామాల్లో రెవెన్యూ అధికారులు భూ సమస్యల్లో గిరిజనులకు వ్యతిరేకంగా గిరిజనేతర భూస్వాములకు అనుకూలంగా తప్పుడు ప్రొటెక్షన్ ఆర్డర్లు ఇస్తున్నారని తెలిపారు. దీనిపై జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి స్పందిస్తూ ప్రొటెక్షన్ ఆర్డర్లు భూవివాదాలపై సమగ్ర పరిశీలన చేస్తామని ఇందుకు ఏజెన్సీ మండలాల తాసిల్దారులతో చర్చిస్తానని హామీ ఇచ్చారు.

**– సిపిఎం నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోం –** బుట్టాయిగూడెంలోని రెవెన్యూలో ఉన్న ఆర్.ఎస్. నెం: 550/5,6లో ప్రభుత్వ పోరంబోకు భూములు ఉన్నాయని, అందులో ఇండ్లులేని గిరిజనులు గుడిసెలు వేసుకొని ఉన్నారని తెలిపారు. ఈగుడిసెలను ఇంతకు ముందు స్థానిక ఎం.ఆర్.వో.దౌర్జన్యంగా పీకాలని చూస్తే సిపిఎం నాయకులు ఇవి ప్రభుత్వ భూములని, ఇండ్లులేని గిరిజనులు గుడిసెలు వేసుకున్నారని నిరసన తెలియజేశామన్నారు. గురువారం కొందరు ప్రైవేటు వ్యక్తులు జె.సి.బి.లతో వచ్చి పీకివేసారని, అడ్డువచ్చిన గిరిజనమహిళలపై కూడా దౌర్జన్యం చేసారని అన్నారు. కరాటం సునీల్ అనే భూస్వామి కొంతమంది కిరాయివ్యక్తులను తీసుకొని ఈసంఘటనకు పాల్పడ్డాడని ఆరోపించారు.

అంతేకాకుండా గిరిజనుల పక్షంగా ఉండి, వారిహక్కుల కోసం పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీ బుట్టాయిగూడెం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణపై రౌడీషీట్ పెట్టాలంటూ కరాటం సునీల్ మనుషులు సిపిఎం పార్టీపై,నాయకులపై దుర్మార్గమైన, అసత్యమైన ఆరోపణలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి





ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: మండలంలోని రామన్నగూడెం పంచాయతీ మెట్ట గూడెంలో నూతనముగా నిర్మించిన గణపతి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆయనకు పండితులు ఆలయ కమిటీ సభ్యులు మహిళలు పూల బాటలు వేసి స్వాగతం పలుకుగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఎం నాగులపల్లి గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ,రామన్నగూడెం సర్పంచ్ నాంగేడ్ల జ్యోతి,మాజీ మండల ప్రెసిడెంట్ సుంకవల్లి బ్రహ్మయ్య, పాకలపాటి గాంధీ, యేపూరి దాలయ్య, మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, మొగతడకల ఓం ప్రకాష్,మద్రాస్ రాము, జుత్తుగ శ్రీనివాసరావు, రేగుంట రాంబాబు, మాసిరెడ్డి గంగాధర్ రావు, దాకారపు నరసింహ మూర్తి, కోట అంజిబాబు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే బండారు



పెనుగొండ/నర్సాపురం, మేజర్ న్యూస్ : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా పెనుగొండ శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి దేవాలయం కు విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా నియోజకవర్గం లోని పలు సమస్యలను మాధవ నాయుడు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

## జగదాంబ అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**– ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**



జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ : లుగుమిల్లిలో వేంచేసి ఉన్న జగదాంబ అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు. శుక్రవారం జీలుగుమిల్లిలోని జనసేన క్యాంపు కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ అధ్యక్షతన ఆలయ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.జగదాంబ తల్లి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గౌరవ సభ్యులుగా మాజీ జడ్పీటిసి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, ఆలయచైర్మన్ గా చిర్రి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ గా కొండపల్లి ప్రసాద్ రావు,కోలా మధు, కార్యదర్శులుగా కుందేటి సత్యనారాయణ,ధార మధు ఉప కార్యదర్శులుగా నారగాని నరేంద్ర,పాలోజీ దుర్గ ప్రసాద్. కమిటీ మెంబర్లు గా బొంతువెంకటేశ్వరావు,ఉలవల శివ,ఉలవలవెంకటేశ్వరావు,రూపా సత్యనారాయణ,కోలా ధర్మరాజు ,కొత్తపల్లి శ్రీను,కక్కిరాల మురళి కోరుకొండ శ్రీనివాస్, గద్దె సుబ్రమణ్యం నియమించినట్లు ఎమ్మెల్యే బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గర్భిణీల వివరాలను నూరు శాతం నమోదు చేయాలి

- హై రిస్క్ వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
- వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి
- వైద్యాధికారులతో నిర్వహించిన విసిలో జిల్లా కలెక్టర్




**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆపదలో ప్రాణాలు కాపాడే వైద్యులను ప్రజలు దైవంతో సమానంగా భావిస్తారని,వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పేదలకు సకాలంలో నూరుశాతం నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ విపి సమావేశం మందిరం నుంచి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.మాలిని, డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్, ఎన్ టిఆర్ వైద్యసేవల జిల్లా కో-ఆర్డినేటర్ డా.రాజీవ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీల నమోదు,ఎన్ సిడి,ఆర్ బిఎస్ కె, ప్రసవాలు, వెక్టార్ బోర్న్ వ్యాధుల నివారణ, ఎన్ టిఆర్ వైద్యసేవ, ఇమ్యూనైజేషన్,కుష్టు వ్యాధినివారణ కార్యక్రమం తదితర అంశాలపై సమీక్షించి ఆయా వైద్య ఆరోగ్య అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవలు మరింత మెరుగు పర్చడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గర్భం దాల్చిన ప్రతి గర్భిణీ వివరాలను ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది ద్వారా సేకరించి రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా నమోదైన గర్భిణలకు ముఖ్యంగా హై రిస్క్ గర్భిణీలకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ఆసుపత్రులోనే ప్రసవాలు జరిగేలా అవగాహన పర్చాలన్నారు. ఆయా వైద్యాధికారుల పరిధిలోని ప్రాంతాల్లో గర్భిణీలు అందరూ సంబంధిత యాప్‌లో నమోదు అయినట్లు మెడికల్ ఆఫీసర్ ధృవీకరించాల్సి వుందన్నారు. రోజువారీ లక్ష్యంతో ఎన్‌సిడి సర్వేలో భాగంగా క్యాన్సర్ నిర్ధారణ పరిశీలన కార్యక్రమం వేగవంతం చేయాలన్నారు. ఈవిషయంపై ఎఎన్ఎంల వారీగా సమీక్షిస్తూ ప్రగతి చూపాలన్నారు. కుష్టువ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన వ్యాధి నిర్ధారణ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా పిఎంఎజెవై,ఎన్ టిఆర్ వైద్య సేవల ప్రగతితీరుపై సమీక్షించారు. ప్రజలకు వైద్యసేవలు మరింత మెరుగ్గా అందించేందుకు సమయపాలన ఎంతో ముఖ్యమన్నారు.ఇకనుంచి ఎఫ్ఆర్ఎస్ హాజరును పరిశీలించడం జరుగుతుందని ఖచ్చితంగా వైద్య సిబ్బంది ఆయా ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.

# చిన్న వాహనం ద్వారా బాల్య వివాహాలపై అవగాహన

**ద్వారక తిరుమల, మేజర్ న్యూస్:** వసంత నగర్ కాలనీ లోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలోని విద్యార్థినులకు జిల్లా ఎస్పీ కె.పి.ఎస్ కిషోర్,స్థానిక ఎస్సై టి.సుధీర్ నేతృత్వంలో చిట్టి వెహికల్ ద్వారా బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి సైబర్ క్రైమ్ 1930,చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఆంధ్రప్రదేశ్ ఎమర్జెన్సీ పోలీస్ హెల్ప్ లైన్ 112 ,ఏపి కే ఫైల్స్, లోన్ యాప్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, స్పైప్,హనీ ట్రాప్,ఆన్లైన్ ఇన్వెస్ట్మెంట్,చైల్డ్ అబ్యూస్, రోడ్ సేఫ్టీ, వీటన్నిటి గురించి అవేర్నెస్ వీడియోస్ ద్వారా చూపించారు. చాలామంది యువత ఇన్స్టాగ్రామ్స్ కి ఫేస్బుక్ కి బానిసలైపోతున్నారు.వీరు తమ పర్సనల్ ఫొటోస్ పంపించడం వల్ల సైబర్ నేరగాళ్లు మార్ఫింగ్ ద్వారా అశ్లీల చిత్రాన్ని తయారు చేసి ఎలక్ట్రానిక్ మీడియాలో పెట్టడం ద్వారా వీళ్ళ పరువు మర్యాదలకు ఆటంకం కలుగుతుందని ఎవరో తెలియని కంటికి కనిపించని వ్యక్తితో స్నేహం అనేది మంచిది కాదు అని వివరించారు. ఇలాంటి సమస్య ఏదైనా మీకు వచ్చినప్పుడు 9550351100 నెంబర్ కి ఫోన్ చేయండి. సైబర్ ఫ్రాడ్స్ ఏమైనా జరిగితే 1930 కి వెంటనే ఫోన్ చేయండి. అభయ అనేది మీ భద్రతా మా బాధ్యత చిన్న పిల్లలకు స్త్రీలకు, వృద్ధులకు పోలీసులు వారి ఆపన్న హస్తమని చెప్పవచ్చును. ఆంధ్రప్రదేశ్ పోలీస్ హెల్ప్ లైన్




112,బాల్య వివాహాలు వద్దు మీ పిల్లల బంగారు భవిష్యత్తు ముద్దు అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలూరు మహిళ పోలీస్ స్టేషన్ స్టాఫ్ నాగలక్ష్మి ,ద్వారకాతిరుమల జి ఎంఎస్ కే లక్ష్మీ సుజన,గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ విజయభారతి, మెహర్ జ్యోతి, గోదాదేవి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మద్దిపాటి





**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ఆర్యవైశ్య కళ్యాణ మండప ఆవరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆత్మర్పణ రోజు సందర్భముగా ఆర్యవైశ్య ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ట్రస్ట్ సభ్యులు వేద పండితులు వేద మంత్రం వచ్చినలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అమ్మవారిని దర్శించుకునిపూజలు నిర్వహించు కున్నారు.ఈ క్రమంలో మండలపార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, మండల వాణిజ్య విభాగ అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ,ఇమ్మడి శ్రీను,ఒ భాస్కరరావు, మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, దేవరపల్లి వీరస్వామి చౌదరి,యేపూరి దాలయ్య,పోలిన శ్రీనివాస్,మొగతడకల ఓం ప్రకాష్, మట్టపర్తి రూపేష్ కుమార్,రేగంటి రాంబాబు,మాసిరెడ్డి గంగాధరరావు, దాకారపు నరసింహమూర్తి, కోట అంజిబాబు, జుత్తిగ శ్రీనివాసరావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్చి 8న నరసాపురంలో జాతీయ లోక్ అదాలత్



**నరసాపురం,మేజర్ న్యూస్:** ఉమ్మడి గోదావరి జిల్లాల న్యాయ స్థానాల ఆదేశాల మేరకు మార్చి నెల 8వ తారీకున నర్సాపుర ంలోని కోర్టుల సముదాయాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహి ంచనున్నట్లు 10వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి.విజయ దుర్గ తెలిపారు. శుక్రవారం ఆమెఒక ప్రకటన విడుదల చేశారు. కోర్టులలో ఉన్న రాజీపడతగిన అన్ని క్రిమినల్ కేసులు , కుటుంబ తగాదాలు, సివిల్ భూ తగాదాలు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద నష్ట పరిహార కేసులు,ఎక్సైజ్ కేసులు మొదలగునవి రాజీ చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో వివరించారు.కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనుటకు వారి వారి న్యాయవాదుల ద్వారా గాని, సంభందిత పోలీసు వారిని లేదా కోర్ట్ ప్రాంగణంలో వున్న న్యాయ సేవాదికారా సంస్థ ను గానీ సంప్రదించవచ్చునని తెలిపారు. బ్యాంక్ లు, బి.ఎస్. ఎన్.ఎల్ కు సంభందించిన కేసులు కూడా ప్రి లిటిగేషన్ కేసుల క్రింద సెటిల్ చేసుకోవచ్చునని,వర్చువల్‌గా కూడా కేసులు రాజీ చేసుకొనే వెసులుబాటును ఉన్నత న్యాయస్థానాలు కల్పించినట్లు న్యాయమూర్తి పి.విజయ దుర్గ వివరించారు.

## బాపిరాజుగూడెంలో పెయ్య దుడల అందాల పోటీ



పెదవేగి,మేజర్ న్యూస్: పెదవేగి మండలం బాపిరాజు గూడెం గ్రామంలో శుక్రవారం ఉదయం పశు వైద్యశాలలో పెయ్యదూడల అందాల పోటీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో 52 పెయ్యదూడలు ప్రదర్శనకు హాజరైనవి. హాజరైన రైతులందరికీ ప్రోత్సాహక బహుమతులతో పాటు దూడల ఎదుగుదలకు అవసరమైన కాల్షియం సిరప్,డి వార్మింగ్, లివర్ టానిక్కులు ,పేల నివారణ మందులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బాపిరాజు గూడెం పశువైద్యాధికారి డాక్టర్ ఎల్ రామకృష్ణ,పెదవేగి మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎం.తారకేశ్వరరావు,సంబంధిత పశు సంవర్ధక సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ని నియమించాలి



**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ని ఏర్పాటు చేయాలని మండలంలోని కత్తవపాడు గ్రామ ప్రజలు కోరుతున్నారు. 2022 సంవత్సరంలో అప్పటి ఫీల్డ్ అసిస్టెంట్‌ను రాజకీయ ప్రమేయంతో అప్పటి వై.సి.పి క్రింది స్థాయి కార్యకర్తలు తొలగించారు. అప్పటి నుండి ఇప్పటివరకు ఫీల్డ్ అసిస్టెంట్ ను నియమించలేదు దీనివలన గ్రామంలో ఉపాధిపనులు సక్రమంగా జరగటంలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేసారు. దీనిపై గతంలో అధికారులకు ఫిర్యాదు చేస్తే ప్రక్క గ్రామం ఫీల్డ్ అసిస్టెంట్ ను ఇంచార్జి గా నియమించారు. దీనివలన పనులు సరిగా చూపించడంలేదని వాపోయారు. ప్రస్తుతం ఉపాధిపనులు ప్రారంభమవుతున్న సమయంలో శాశ్వతం ఫీల్డ్ అసిస్టెంట్ ని నియమిచకపోతే గతంలో ఉన్నట్లే ఇప్పుడు సరిగా పనులు జరగవని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి శాశ్వత ఫీల్డ్ అసిస్టెంట్ ను నియమించాలని కోరుతున్నారు.

# వీధి బాలలు బాగా చదువుకోవాలి







ఏలూరు,మేజర్ న్యూస్: అంతర్జాతీయ వీధి బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో వైయస్సార్ నగర్ నందు అవగాహన ర్యాలీ,సదస్సు నిర్వహించారు. వెనకబడిన ప్రాంతం, పేద వర్గాలు ఎక్కువ ఉండి అనేక వృత్తులు చేసుకుంటూ సంచార జీవితం గడపటం,కాలనీకి ఆనుకొని ఉన్న డంపింగ్ యార్డ్‌కు వెళ్లి ఖాళీ సీసాలు, తుప్పు పట్టినైన ఇనుప వస్తువులు ఏరుకుంటూ, మురుకులోనే మగ్గిపోతున్న వారికి అవగాహన కల్పించి వారి పిల్లలను పాఠశాలలో చేర్పించి, పాఠశాలకు క్రమం తప్పకుండా పంపించాలని ఉద్దేశంతో వారికి అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లా సివిల్ జడ్జ్,డి.ఎస్.పి,లేబర్ డిపార్ట్మెంట్, డిసిపిఓ, ఎస్.ఎస్.ఏ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా 17,18 వార్డులో ఉన్న తల్లిదండ్రులను కలిసి వారికి పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాల పంపించాలని కోరారు. తదనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో జిల్లా సివిల్ జడ్జి కె.రత్నం ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని, బాగా చదువుకోవాలని హితవు పలికారు. డిఎస్పి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ బాగా చదువుకోవటం వలన ఉన్నత ఉద్యోగాలు వస్తాయని, పాఠశాలలో మంచి భోజనం వసతులు కల్పిస్తున్నారని, ఆరోగ్యకరమైన వాతావరణం పాఠశాల ఉంటుందని, మాకు లాగా పోలీసు ఉద్యోగాలకు, ఇంకా మంచి ఉద్యోగాలు రావడానికి ఆస్కారం ఉంటుందని, పిల్లలందరూ ఆరోగ్యంగా ఉండి మంచిగా చదవాలని కోరారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ జి.నాగేశ్వరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం 6 నుండి 14 లోపు వయసుగల బాలబాలికలందరూ పాఠశాలలోనే ఉండాలని,నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద స్థితి నుండి వచ్చి అనేక వేల పుస్తకాలను చదివారని, అందుకే ప్రపంచమేధావి అయ్యారని గుర్తు చేశారు. డి సి పి ఓ సూర్య చక్రవేణి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎక్కువ మంది పిల్లలు డంపింగ్ యార్డ్ కు వెళ్తూ ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడే కాలక్షేపం చేస్తున్నారని,మా డిపార్ట్మెంట్ ద్వారా ప్రతివారం స్పెషల్ డ్రైవ్ చేసి వారి అందరిని పాఠశాలలో చేర్పిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి .సత్యనారాయణ, ఏఎల్ఎస్ ఓ కోఆర్డినేటర్ రాధాకృష్ణ,పాఠశాల ఉపాధ్యాయులు జి.జే.ఎ.స్టీవెన్, జరీనా టీచర్లు జరీనా,కిరణ్ కుమారి, సీఆర్పీ సంధ్య,స్థానిక పెద్దలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం తక్షణమే లబ్ధిదారులకు ఇళ్లు ఇవ్వాలి

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్**



**,మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ),ఏలూరు 28వ డివిజన్ శాఖ కార్యదర్శి మావూరి విజయ,బి. కె.ప్రసాద్ అధ్యక్షతన పేద ప్రజలకు ఇంటి స్థలాలను పెంచి ఇవ్వాలని, రెండవ రోజు అర్జీల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా పేదవాళ్లకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు అధికారం చేపట్టి ఎన్నికలు 8 నెలలు గడుస్తున్న పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని ఆ దిశగా గత ప్రభుత్వం మంజూరు చేసిన పట్టణ ప్రాంతాల్లో సెంటు భూమిని రెండు సెంట్లుగా మార్పు చేసి పట్టాలు జారీచేసి వారికి ఇళ్ల స్థలాలు అందజేయాలని కోరారు. ఫిబ్రవరి 10వ తేదీన పూర్తి చేసిన అర్జీలను జిల్లా కలెక్టర్ కి అందించే కార్యక్రమంలో లబ్ధిదారులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ ఇళ్ల స్థలాలను లబ్ధిదారులకు తక్షణమే అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుని,ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియ సమితి సభ్యులు బళ్ల కనక దుర్గారావు,బి.శ్రీదేవి,ఆలూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంపుల చెరువు హౌస్ క్లీనర్ జన్యావుల ప్రసాద్ సేవలకు ప్రశంసలు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అయినటువంటి హెడ్ వాటర్ వర్క్స్ (పంపుల చెరువు) లో పంపు హౌస్ క్లీనర్‌గా పనిచేసే శుక్రవారం పదవి విరమణ పొందిన జన్యావుల ప్రసాదను ఏలూరు కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు ఘనంగా సత్కరించారు. ప్రసాదు 18 సంవత్సరాల వయసులో పంపులు చెరువులో పంప్ హౌస్ ఎన్ఎంఆర్ గా ఉద్యోగంలో చేరి 43 సంవత్సరాల 11 మాసాలు ఎటువంటి రిమార్క్ లేకుండా సుదీర్ఘ కాలం ఉద్యోగం చేసి 2025 జనవరి 31న ఉద్యోగ విరమణ చేయటం చాలా గొప్ప విషయం అని ఎస్ఎంఆర్ పెదబాబు పేర్కొన్నారు. పంపుల చెరువులో పనిచేయడం కత్తి మీద సాము లాంటిదని అటువంటి విభాగంలో 44 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేయటం నిజంగా అభినందించ తగ్గ విషయమని పెదబాబు పేర్కొంటూ ప్రసాదు తమ రిటైర్మెంట్ కాలమును ప్రజాసేవకు వినియోగించాలని ఆయన కోరారు. జన్యావుల ప్రసాద్ సత్కార సభకు ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు, ది జోనల్ ము న్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రసాద్ తన ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ యూనియన్ కార్యకలాపాలలో చురుకైన పాత్ర వహించారని తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన ప్రసాదు తమ శేష జీవితం కుటుంబ సభ్యులతో పాటు యూనియన్ కార్యకలాపాలకు



వినియోగించాలని వెంకటేశ్వరరావు కోరారు. ప్రసాద్ సత్కార్ సభలో ఏలూరు కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. సురేంద్రబాబు, డి.ఈ.ఈ తాతబ్బాయి, రజాక్ లు, ఏ.ఈ.ఈ సాంబశివరావు, ఎం సాయి, టి అరుణ్ కుమార్ లు, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బి నారాయణరావు, ఎస్ఎంవి సుబ్బారావు, మధ్యాహ్నపు దుర్గారావు, ట్యాప్ ఇన్స్పెక్టర్ సిహెచ్ హరినాథ్ బాబు పిట్టర్లు నారా శీను, బి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.తనకు జరిగిన సత్కారానికి జన్యావుల ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## అవతార లక్ష్యాన్ని నెరవేర్చిన వాసవి దేవి





**కైకలూరు,మేజర్ న్యూస్ :** శ్రీవాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని. మనసారా కోరుకున్న శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించడానికి జగజ్జనని కన్యకా పరమేశ్వరి అవతారం దాల్చారు. తన అవతార లక్ష్యాన్ని నెరవేర్చిన వాసవీ దేవీ ఆత్మార్పణ చేస్తూ అగ్ని ప్రవేశం చేశారు. యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చినట్లుగా ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీవాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారకంగా ప్రకటించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నా జయ మంగళ వెంకటరమణ అన్నారు. కైకలూరు లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవాలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్రాభివృద్ధికి వాసవి అమ్మవారి ఆశీస్సులు ఉండాలి,కోరుకున్న శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పాలకవర్గం,ప్రజాప్రతినిధులు,ఎన్డీఏ నాయకులు పూల రాజి, కొల్లు బాబి తదితరులు పాల్గొన్నారు.


## సీసీ కెమెరాల పైలెట్ ప్రాజెక్టుగా కైకలూరు

**– టౌన్ అంతా కెమెరాలు పెట్టడానికి రూ .1లక్ష 60 వేలు సహాయం**



**కైకలూరు,మేజర్ న్యూస్,** కైకలూరు టౌన్ పోలీస్ వారు ఒక పైలట్ ప్రాజెక్ట్‌గా సీసీ కెమెరాలు టౌన్ అంతా పెట్టే విధంగా కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా ఇటీవల టౌన్ లో ఉన్న బైక్ మరియు ఆటో ఫైనాన్స్ యజమానులతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో సీసీ కెమెరాలు కోసం ఆ యజమాని సహాయ సహకారాలు అందించాలని తెలిపిన టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.కృష్ణ అదే విధంగా ఎస్సైలు డి.వెంకట్ కుమార్,ఆర్ శ్రీను కోరడం జరిగింది. దీనిలో భాగంగా శుక్రవారం 8 ఆటోమొబైల్ ఫైనాన్స్ షాప్ యజమానులు 1,60వేలు రూపాయలను సీసీ కెమెరా టెక్నీషియన్ అయిన హరికి ఎస్సైలు వెంకట్ కుమార్,ఆర్ శ్రీను సమక్షంలో అందజేసినారు. ఈ సందర్భంగా టౌన్ పరిధిలో సీసీ కెమెరాలు పర్యవేక్షణకు తన వంతు సహాయంగా ఆటోమొబైల్స్ షాపు యజమానులు అందించిన సహాయ సహకారాలను పోలీస్ వారు ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది. అదేవిధంగా సీసీ కెమెరాలు కోసం ఎవరైనా సహాయ సహ కారాలు అందించాలనుకుంటే సి.ఐపి.కృష్ణ, ఎస్.ఐడి వెంకట్ కుమార్‌ని సంప్రదించాలని కోరినారు.

## జిల్లా కలెక్టర్ ప్రశాంతిని మర్యాదపూర్వకంగా కలిసిన పెంద్ర వీరన్న



**రాజమండ్రి /నరసాపురం,మేజర్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతిని రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో, వైఎస్ఆర్సిపి ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్,సంచార జాతుల సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పెంద్ర వీరన్న,సంఘం గౌరవ సలహాదారు గంట వెంకన్నతో మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న సంచార జాతుల సమస్యలపై వివరించారు. కలెక్టర్ ప్రశాంతి సానుకూలంగా స్పందించి త్వరలో ఒక అవగాహన సదస్సు ఏర్పాటు చేసి వారి సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేద్దామని తెలిపినట్లు వీరన్న అన్నారు.

# మంజూరైన ఇంజనీరింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలి





**– పిఆర్ ,ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణ పనులు 10 నాటికి పూర్తి కావాలి**

**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు జిల్లాలో చేపట్టిన రోడ్ల నిర్మాణం, గుంతలు పూడ్చే పనులను ఫిబ్రవరి 10వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పంచాయతీ రాజ్,ఆర్ అండ్ బి శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో వివిధ శాఖల ద్వారా మంజూరైన ఇంజనీరింగ్ పనుల ప్రగతి తీరుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి మంజూరైన ఇంజనీరింగ్ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలన్నారు. పల్లె పండగ కింద జిల్లాలో 1045 రహదారి పనులు చేపట్టగా ఇంతవరకు 938 పనులు పూర్తి చేశారని, పురోగతిలో ఉన్న మిగిలిన 107 పనులను ఫిబ్రవరి 10 నాటికి పూర్తి చేయాలన్నారు. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రహదాలకు గుంతలు పూడ్చే పనుల్లో భాగంగా 682 కిలోమీటర్ల మేర పనులు చేపట్టగా, ఇంతవరకు 372 కిలోమీటర్లు పనులు పూర్తయ్యాయని,పురోగతిలో ఉన్న మిగిలిన పనులు కూడా ఫిబ్రవరి 10 నాటికి పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. జంగారెడ్డిగూడెం చింతలపూడి రహదారి పనులు కూడా యుద్ధప్రాతిపదికగా పూర్తి చేయాలన్నారు. ఐసిడిఎస్ పరిధిలోకి సంబంధించి అంగన్వాడీ కేంద్రాల్లో 227 టాయిలెట్లు మంజూరు చేయగా ఇంతవరకు 217 పూర్తి చేశారని, త్రాగునీటికి సంబంధించి 186 పనులకుగాను, 178 పనులు పూర్తి చేసారని, రైన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు 417 పూర్తిచేయవలసిఉందని, ఈ పనులన్నింటినీ ఫిబ్రవరి, 28వ తేదీనాటికల్లా పూర్తి చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు సంబంధించి 46 మరమ్మత్తు పనులు, బిసి వెల్ఫేర్ వసతి గృహాలకు సంబంధించి మరమ్మత్తు పనులను కూడా ఫిబ్రవరి నెలాఖరునాటికి పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ మోషే, పంచాయతీ రాజ్ ఎస్ఈ ఎం. వి. రమణమూర్తి, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డా. పాల్ సతీష్, జిల్లా వైద్య శాఖాధికారి డా. మాలిని, బిసి కార్పొరేషన్ ఈడి ఎన్ . పుష్పలత, ఐసిడిఎస్ పీడీ శారద, జిల్లా విద్యా శాఖాధికారి వెంకట లక్ష్మమ్మ, డ్వామా పీడీ వెంకట సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

## : శ్రీ విద్యాలయ డైరెక్టర్ మళ్ళ నాగార్జున

**ఏలూరు,మేజర్ న్యూస్:** శ్రీ విద్యాలయ జూనియర్ కాలేజ్ నందు ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీవిద్యాలయ జూనియర్ కాలేజ్ డైరెక్టర్ మళ్ళ నాగార్జున శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

శనివారం ఫిబ్రవరి1వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి ప్రారంభం కానున్న ఈ ఉచిత వైద్య శిబిరంలో ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పిస్తారని వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి విద్యార్థులతో పాటు ఇతరులు కూడా వినియోగించుకునే అవకాశం కల్పించామని తెలిపారు.

ఈ శిబిరంలో ఏలూరు భాను డెంటల్ కేర్ ఆసుపత్రి అధినేత ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ జి భాను కిరణ్ (లయన్స్), డాక్టర్ హరీక్ పాల్గొంటారని ఆయన ప్రకటనలో స్పష్టం చేశారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ఉచితంగా అందించాలనే సంకల్పంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని కాలేజీ కరస్పాండెంట్ మన్నె అశోక్ గజపతిరాజు తెలిపారు.

## జిల్లాలో పారదర్శకంగా ఎరువుల పంపిణీ

### మార్కెఫెడ్ ద్వారా 30 వేల 262 మెట్రిక్ టన్నుల సరఫరా

### : జిల్లా మేనేజర్

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో వ్యవసాయ శాఖ కేటాయింపు ప్రకారం రైతులకు అవసరమైన ఎరువులను పారదర్శకంగా సరఫరా చేయడం జరిగిందని ఏలూరు జిల్లా మార్కెఫెడ్ జిల్లా మేనేజర్ సిహెచ్. ప్రసాద్ గుప్తా తెలిపారు. జిల్లాలో ఎక్కడా కూడా ఎరువుల కొరత లేకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, డిసిఎంఎస్., రైతు సేవా కేంద్రాల ద్వారా ఇంతవరకు 30 వేల 262 మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారి, వ్యవసాయ శాఖ సిబ్బంది సమన్వయంతో ఎరువుల సరఫరా జిల్లాలో పారదర్శకంగా చేపట్టామన్నారు. వ్యవసాయ శాఖ, మార్కెఫెడ్ సమన్వయంతో జిల్లాలో ఎటువంటి ఎరువుల కొరతా లేకుండా పక్కా ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందన్నారు.

రైతు సేవా కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని, విక్రయాలను సిమైడ్ యాప్ ద్వారా విక్రయాలు జరుగుతుంటాయని, విక్రయాల సొమ్మును ఎప్పటికప్పుడు మార్కెఫెడ్ కు సంబంధించిన వర్చువల్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. మొక్కజొన్న, అపరాలు, తదితర వాణిజ్య పంటలకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దత్తు ధర కల్పించేందుకు మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్కెఫెడ్ను నోడల్ ఏజెన్సీగా నియమించిందన్నారు.

# కేసుల పరిష్కరించడానికి మధ్యవర్తిత్వం ఎంతో ఉపయోగం






**ఏలూరు,మేజర్ న్యూస్:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని రిటైర్డ్ న్యాయమూర్తులకు, ఎంపిక చేసిన న్యాయవాదులకు,సోషల్ వర్కర్లకు మధ్యవర్తుల శిక్షణా తరగతులను ముగింపు కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి (యఫ్.ఏ.సి) ఎం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడుతూ కేసుల త్వరితగతిన పరిష్కరించడానికి మధ్యవర్తిత్వం ఎంతో ఉపయోగపడుతుందని ఈ ఐదు రోజులపాటు నిర్వహించిన శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని కేసుల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు, కొన్ని కేసులలో అవగాహన లోపం రాజీ పడటం లేదని ఈ మధ్య వత్తులు సముచిత కౌన్సెలింగ్ నిర్వహించడం ద్వారా కేసులను త్వరగా పరిష్కరించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో రెండవ అదనపు జిల్లా జడ్జి పి.మంగకుమారి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనే సీతారాం, జాతీయ న్యాయ అధికార సంస్థ, న్యూఢిల్లీ రిసోర్స్ పర్సన్స్ పుష్ప గుప్తా,దీపక్ డింగరా తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయమైన కుక్కునూర్ రహదారి





కుక్కునూర్,మేజర్ న్యూస్ : కుక్కునూర్ మండలం లంకలపల్లి నుండి సీతారాంనగరం వరకు సుమారు 40 కిలోమీటర్లు రహదారిని వేయడం కోసం గత 4 నెలలు క్రితం జేసీబీలతో తవి మెటల్ పోసి కనీసం నీళ్లు కూడా తడపని పరిస్థితి అందువల్ల ఈ 4 నెల్లలో అనేక ప్రమాదాలు జరిగాయి శుక్రవారం బర్ల మడుగు గ్రామానికి చెందిన కాకి బాబు జగిడి వెంకమ్మ ఇసుకపాడు నుండి లంకలపల్లి మధ్య ద్విచక్ర వాహనం పై వెళుత స్కిడ్ అవడంతో క్రింద పడి గాయాలు పాలు అయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయాలనీ మండల ప్రజలు కోరుకుంటూన్నారు.

## పి.ఎన్.ఆర్ యూట్యూబ్ ఛానల్ పై పోలీస్ స్టేషన్లో కేసు



**పాలకొల్లు,మేజర్న్యూస్:** స్థానిక పి.ఎన్.ఆర్ ,యూట్యూబ్ ఛానల్ పేరుతొ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా లేనిపోని ఆరోపణలు చేసినందుకు, చాంబర్ ఆఫ్ కామర్స్ పరిధిలోగల 36 సంఘాలు కలిసి పోలీస్ స్టేషన్లో శుక్రవారం కేసు పెట్టారు, ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కారుమూరి వెంకట నరసింహారావు మాట్లాడుతూ రసీదులు లేకుండా వ్యాపారుల నుండి సొమ్ము వసూలు చేశామని లేనిపోని ఆరోపణ చేస్తూ అసత్య కథనాలు రావడం సంఘ ప్రతిష్టను దిగజార్చడమేనని, అర్జెంటు సమావేశం వేసి 70 మందితో కలిసి వివిధ సంఘాల ప్రతినిధులు పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయించినట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో 36 సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు,

## ఎక్సైజ్ స్టేషన్ సందర్శించిన జిల్లా అధికారి కుమారేశ్వరన్



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ ను ఆ శాఖ డిస్ట్రిక్ ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఆఫీసర్ కుమారేశ్వరన్ శుక్రవారం సందర్శించి పాలకొల్లు ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో కి వచ్చే గీత కార్మికుల మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియను పరిశీలించారు. తరువాత స్టేషన్ రికార్డులు పరిశీలించి అలాగే సిబంది పనితీరు సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు పాలకొల్లు ఎక్సైజ్ స్టేషను ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ రావు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేలా పునర్వ్యవస్థీకరణ



**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**తణుకు,మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి డిఇఓ, తాడేపల్లిగూడెం నియోజకవర్గం మండల విద్యాశాఖ అధికారులతో శుక్రవారం సమావేశమై తణుకు, తాడేపల్లిగూడెం, పెంటపాడు, అత్తిలి, ఇరగవరం మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల పునర్వ్యవస్థీకరణపై పిపిటి ద్వారా సమీక్షించారు.ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పిల్లలు బడి బయట కాకుండా బడిలో ఉండి చదువుకునేందుకు అవకాశాలను మెరుగుపరిచేలా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ చేపట్టడం జరిగిందన్నారు. పిల్లలు విద్యావంతలైతేనే దేశం ప్రగతివైపు పయనిస్తుందన్నారు. ప్రతి ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా విద్యార్థులను చక్కటి విద్యతో తీర్చిదిద్దాలన్నారు. ఒక గురువుగా మీరు నేర్పే విద్య పిల్లల భవిష్యత్తుకు పునాదిగా ఉంటుందన్నారు. అర కొరకు విద్యార్థులతో నడిచే పాఠశాలను పునర్వ్యవస్థీకరణ ద్వారా పటిష్ట పరిచేందుకు కృషి చేస్తున్నామన్నారు. 60 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలను మోడల్ స్కూల్ గా పరిగణిస్తూ ప్రతి తరగతికి ఒక క్లాస్ టీచర్‌ను నియమించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా విద్యా బోధనలో నాణ్యత పెరిగి విద్యార్థులు చక్కని విద్యను అభ్యసించే అవకాశం మెండుగా ఉంటుందన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య దినదినాభివృద్ధి చెందేలా విద్య బోధన ఆకట్టుకోవాలన్నారు. ఈ అంశాన్ని అధికారులు పరిగణనలోకి తీసుకుని ఉపాధ్యాయులను చైతన్య పరచాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన అందించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఇ.నారాయణ, తణుకు, తాడేపల్లిగూడెం, పెంటపాడు, అత్తిలి, ఇరగవరం ఎంఈఓలు డి.ఎం.సత్యనారాయణ, వి.హైమావతి, వి.హనుమ, పిఎంకె జ్యోతి, ఎం.శ్రీనివాస్, టీవీ రామకృష్ణ, ఎన్.రమేష్, ఎం వి ఎల్ కె ప్రసాద్, ఎస్ శ్రీనివాస్ రావు, జిబివి ప్రసాద్ రావు, ఆయా మండలాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు పెనుగొండలో అపూర్వ ఘన స్వాగతం







పెనుగొండ, మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెనుగొండ అగ్రికల్చర్ మార్కెటు కమిటీ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నందు శుక్రవారం ఉదయం 11:53 నిమిషాలకు చేరుకున్నారు. సిఎం చంద్రబాబుకు ఘనస్వాగతం పలికిన వారిలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు, జిల్లా పరిషత్తు చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ, శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, పులపర్తి రామాంజనేయులు, బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్, ఆరిమిల్లి రాధాకృష్ణ, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీ ఎస్ సిపిసి చైర్పర్సన్ పీతల సుజాత, మాజీ పార్లమెంటు సభ్యురాలు తోట సీతా రామలక్ష్మి, మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్, మాజీ శాసన సభ్యులు బండారు మాధవ నాయుడు, ముళ్ళపూడి వెంకటకృష్ణారావు, జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు ఐనంపూడి శ్రీదేవి, సర్పంచి నక్కా శ్యామల సోనీ, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారుల నియామకం



ఏలూరు,మేజర్ న్యూస్ : ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో భాగంగా ఏలూరు జిల్లాలో ఎన్నికల కోడ్ ప్రారంభమైన నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు నోడల్ అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ మేరకు లా అండ్ ఆర్డర్, జిల్లా భద్రతా ప్రణాళిక(జిల్లా ఎస్పీ), మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలు, బ్యాలెట్ బాక్సులు(జెడ్పి సిఇఓ), ఫస్టు ఎయిడ్ సెంటర్స్, కోవిడ్ నిబంధనల అమలు (డిఎంహెచ్ఓ), ఎన్నికల సిబ్బంది నియామకానికి వివరాలు (డిఇఓ), ఎన్నికల శిక్షణా కార్యక్రమాలు నిర్వహిణ(జెడ్పి డిప్యూటీ సిఇఓ, డ్వామా పిడి), రవాణా నిర్వహణ(డిటిసి), ర్యాండమైజేషన్ వెబ్ కాస్టింగ్, సైబర్ సెక్యూరిటీ, ఐటి సంబంధ అంశాలు (డిస్టిక్ ఇన్ఫర్మేటిక్ ఆఫీసరు(ఎన్ఐసి),ఎడిఐవో,ఇడిఎం), రిపోర్టులు( స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, సివిల్ సప్లైయిస్), పోస్టల్ బ్యాలెట్ పేపర్(ఎస్సీ కార్పోరేషన్ ఇడి), బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ (ట్రైబుల్ వెల్ఫేర్ ఎస్ డిసి), మీడియా(డిఐపిఆర్ఓ), ఓటర్ల జాబితా(డిఆర్ఓ), ఎన్నికల పరిశీలకలకు ఏర్పాట్లు(జిల్లా ఎక్సైజ్ అధికారి, ఏలూరు ఆర్డిఓ), పోలింగ్ సిబ్బంది వెల్ఫేర్ మేనేజ్ మెంట్(జిల్లా సివిల్ సప్లైయిస్ మేనేజరు), వసతుల కల్పన(ఎస్ఇ పంచాయితీరాజ్) కాల్ సెంటర్, ఫిర్యాదుల పరిష్కారం(జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి), హెల్ఫ్ డెస్క్(వయోజన విద్యా డిప్యూటీ డైరెక్టర్) లకు బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి 3వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల, నామినేషన్ల స్వీకరణకు ఫిబ్రవరి 10వ తేదీ తుది గడువుకాగా, ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 13వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు గడువు, ఫిబ్రవరి 27న పోలింగ్ తేది, మార్చి 3వ తేదీన ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## కుళాయి పన్నుల వసూళ్లపై దృష్టి సారించిన కమిషనర్



నర్సాపురం,మేజర్ న్యూస్: ఇంటి మంచినీటి కుళాయి పన్నుల వసూళ్లపై మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య దృష్టి సారించారు. దీనిలో భాగంగా శుక్రవారం పట్టణంలోని కొన్ని వార్డులలో తిరుగుతూ పన్నుల వసూళ్లపై దృష్టి సారించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణం లో ఏ అభివృద్ధిపని చేపట్టాలన్న పన్నుల వసూలు కీలకమని అన్నారు. నూరు శాతం పన్నుల వసూళ్లకు సచివాలయాలలోని వార్డు కార్యదర్శులు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. అండర్, అన్ అసెస్మెంట్ల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అధికారులు తమ పరిధిలో ఉన్న భవనాలను రాండంగా ఆస్తి పన్నులను చెక్ చేయాలని సూచించారు. పట్టణం లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. వార్డులలో డ్రైన్లలో మురుగుపారుదలు లేవని వెంటనే శుభ్రం చేయించాలని, రోడ్లపై చెత్త లను వెంటనే తొలగించాలని పారిశుధ్య కార్మికులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో సానిటరి ఇన్స్పెక్టర్ పాత్రుడు, సానిటరి మేస్త్రి కిషోర్,నరేష్ సచివాలయ సిబంది పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకు ఆవు,దూడ మెమెంటో బహుకరణ



పెనుగొండ, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెనుగొండ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధికి వచ్చినందుకు అభినందనలతో హిందూ సంప్రదాయంలో ప్రత్యేక ప్రాముఖ్యత కలిగి ఉన్న ఆవు,దూడను మెమెంటో బహుకరించారు.ఆవును కామధేనువుగా ఆరాధిస్తారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పితాని సత్య నారాయణ ,పెనుగొండ సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి,మాజీ ఆలయ చైర్మన్ కట్ట సత్తిబాబు ,రెడ్డయ్య గుప్తా తదితరులు పాల్గొన్నారు

## ఫార్మసీ అధికారి పద్మజ సేవలు అభినందనీయం : మంత్రి రామానాయుడు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**సమాజంలో ఉద్యోగులు నీతి నిజాయితీతో ప్రజలకు ఉత్తమ సేవలు అందించినప్పుడే అందరి మన్ననలు పొందగలరని అటువంటి వారిలో వైద్య ఆరోగ్య శాఖలో సీనియర్ ఫార్మసీ అధికారి పద్మజ ఒకరని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు లైన్స్ కమ్యూనిటీ హాల్లో శుక్రవారం పాలకొల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న పద్మజ పదవీ విరమణ సందర్భంగా జరిగిన అభినందన సభలో ముఖ్యఅతిథిగా మంత్రి రామానాయుడు పాల్గొని మాట్లాడారు. ముందుగా మేడికొండ శ్రీనివాస్ చౌదరి, పద్మజ దంపతులను శాలువ కప్పి పుష్పగుచ్చని అందించి అభినందించారు. కేకు కట్ చేశారు. మంత్రి రామానా యుడు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో 38 సంవత్సరాలు పాటు పద్మజ నిస్వార్థ సేవలు మరువలేని అన్నారు. మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ బాబ్జి,అల్లు వెంకట సత్యనారాయణ, అంతర్జాతీయ గజల్ గాయకులు గజల్ శ్రీనివాస్, పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రవికుమార్, డాక్టర్ కే జనార్దన్ బాబు, సిహెచ్ విజయలక్ష్మి, ముఖ్య ఫార్మా ఆఫీసర్ సిహెచ్ కల్పన, కానుమిల్లి మోహన్ రావు తదితరులు పద్మజ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ పద్మజ దంపతులకు ఘన సన్మానం నిర్వహించారు. తమను అభినందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా శ్రీనివాస్ ,పద్మజ దంపతులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. కార్యక్రమానికి కె.వి కృష్ణ వర్మ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.